

సిరిసిల్లలో సిరా గుర్తు చూపిస్తున్న ఓటర్లు



వేములవాడ : ఓటు హక్కు వినియోగించుకున్న పట్టణంలోని గాంధీనగర్ చెందిన కుటుంబం

మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు





ఎల్లారెడ్డిపేట : అల్మాస్‌పూర్‌లో క్యూలైన్లో ఓటర్లు



# ఓటోత్సాహం

## ప్రశాంతంగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికల సమరం



వేములవాడ : ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రంలో ఓటు కోసం బారులు తీరిన మహిళలు





సిరిసిల్లలోని గీతానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బారులు తీరిన ఓటర్లు



వేములవాడ పట్టణంలో ఓటర్లతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



జిల్లా కేంద్రంలో ఓటర్లకు స్లిప్‌లు ఇస్తున్న సిబ్బంది





సిరిసిల్లలోని గీతానగర్ ప్రాథమిక పాఠశాలలో బారులు తీరిన ఓటర్లు



కోనరావుపేట : మండలంలోని మల్కపేట గ్రామంలో ఓటు వేసేందుకు క్యూలో నిలుచున్న ఓటర్లు



రుద్రంగి : మండల కేంద్రంలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు





తంగళ్లపల్లి పోలింగ్ స్టేషన్‌లో బారులుతీరిన ఓటర్లు

అసెంబ్లీ ఎన్నికల్లో చైతన్యం వెల్లివిరిసింది. పల్లె, పట్టణం తేడా లేకుండా ఓటోత్సాహం వెల్లువెత్తింది. గురువారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల దాకా పోలింగ్ జరగగా, ఓటర్లు వెల్లువలా కదిలారు. పద్దెనిమిదేళ్ల యువతీయువకుల నుంచి వృద్ధుల దాకా తరలివచ్చారు. ఉదయం 7 గంటల నుంచే కేంద్రాల వద్ద బారులు తీరారు. పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలతో పోలింగ్ కాస్త ఆలస్యమైనా ఓపిగ్గా వేచి ఉండి మరీ ఓటేశారు. సిరిసిల్ల నియోజకవర్గంలో 73.42శాతం, వేములవాడ 78.43 శాతం ఓటుహక్కును వినియోగించుకున్నారు. మొత్తం మీద పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

- కరీంనగర్ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ



